## ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణి



**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల (ఎర్రవల్లి):** మండల కేంద్రంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన దాసరి కొండల్ మరియు దాసరి సంజీవులు కు ఉచిత గ్యాస్ సిలిండర్ ఉజ్వల పథకం క్రింద ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, పల్లె రాజు, వేణుగోపాల చారి, నాగరాజు, వినోద్ గౌడ్, ఇలియాస్ తదితరులు

## ముగ్గుల పోటీలు



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నాలు ముగ్గులు అని తిమ్మాపూర్ మండలం రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు అన్నారు. మంగళవారం గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీలనుద్దేశించి, ఆయన మాట్లాడారు. మన తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఈ ముగ్గుల పోటీ ఏర్పాటు చేశామన్నారు. రాజరాజేశ్వర హాస్పిటల్ డా. శిరీష అనిల్ సౌజన్యంతో మొదటి, రెండు, మూడో బహుమతులను అందజేస్తున్నట్లు చెప్పారు. మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, రాజరాజేశ్వర హాస్పిటల్ డాక్టర్ ఉపేందర్ రావు, శిరీష, అనిల్, శ్రీనివాస్ రెడ్డి బేతి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేరే డివిజన్ ఓటర్లను తొలగించాలి



**నేటిసాక్షి, కరీంనగర్:** వేరే డివిజన్ నుంచి తమ డివిజన్‌లో చేర్చిన ఓటర్లను తొలగించాలని మాజీ కార్పొరేటర్ మెండి శ్రీలతా చంద్రశేఖర్ మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. 53వ డివిజన్‌లో ఇ.నెం. 6-6-01 నుండి 6-6-578, 6-4-202 నుండి 6-4-282 వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కానీ, ఇ.నెం. 3-1-30 నుండి 3-1-377 వరకు గల ఓటర్లను చేర్చారని, వెంటనే వీరిని తొలగించాలని ఆయన కోరారు.

## అల్లీపూర్ లో సి.ఎం. టార్చ్ ర్యాలీ.




**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్):** అల్లిపూర్‌లో సీఎం కప్. సందర్భంగా మంగళవారం టార్చ్ ర్యాలీ విద్యార్థులు ,యువకులు,పాల్గొనివిజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ఎంబారి గౌతమి వెంకట రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ స్థాయిలో నుండి క్రీడల్లో పాల్గొని ఒలింపిక్ వరకు ఎదగాలని అన్నారు. అనంతరం క్రీడల జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగారెడ్డి, వార్డు మెంబర్లు, జిల్లా పేట అధ్యక్షుడు విశ్వ ప్రసాద్,గ్రామ పెద్దలు వెంకట రెడ్డి,స్థానిక పీడీ కృష్ణ ప్రసాద్, పీడీ లు అజయ్,సాగర్,వేణు,వెంకటేశంలు ,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- పసుపుల గ్రామ సర్పంచ్ నర్మద రవికుమార్ గౌడ్...



**నేటి సాక్షి నారాయణపేట (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో క్రీడా ప్రాంగణం దగ్గర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ పసుపుల గ్రామ సర్పంచ్ జవుల పురం నర్మద రవి కుమార్ గౌడ్. ఉపసర్పంచ్ బి. మహేష్ ల అధ్వారంలో ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంటులో గ్రామ మెంబర్లు గ్రామ యువకులు పెద్దలు పాల్గొనడం జరిగింది. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కలిసి మెలిసి ఆటలలో పాల్గొని అందరు కలిసిమెలిసి సంతోషంగా ఉండాలని. అంతా మనమే అనుకుని బహుమతులు గెలుచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపుల గ్రామ వార్డు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో శతశాతం ఫలితాలు సాధించాలి



- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్):** పదో తరగతిలో ఈ విద్యా సంవత్సరంలో శతశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ ఐఎఎస్ సూచించారు. మంగళవారం పిఆర్టీయూటీఎస్ నారాయణపేట జిల్లా శాఖ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టీయూటీఎస్ 2026 డైరీ, క్యాలెండర్లను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గంతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతి పాఠ్యాంశాల పూర్తిపై, విద్యార్థుల చదువుతీరుపై సవివరంగా చర్చించారు. గత విద్యా సంవత్సరంలో 95 శాతం పైగా ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించే దిశగా మరింత శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా పిఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓ విధుల నుంచి ఇంటర్మీడియట్, పదో తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులను మినహాయించాలని ఇప్పటికే కోరామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. అదేవిధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించిన టీఓటీలకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే సంబంధిత ఫైలు సిద్ధం చేయాలని డీపీఓకు సిబ్బంది ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలకు పిఆర్టీయూటీఎస్ జిల్లా శాఖ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రకాశ్, శ్రీనివాస్, ఇశ్రాత్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయానికి తాళం..

- 30 నెలల అద్దె బకాయి.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా కార్యాలయం లాక్ చేసిన యజమాని..!
- ప్రజలు బయటే వేచిచూపులు.. "న్యాయం చేయండి" అంటూ యజమాని వేడుకోలు..!

**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవినాయక్) :** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. గత 30 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో ఎంపీడీవో కార్యాలయానికి భవన యజమాని రాంపక నారాయణ తాళం వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయం నడుస్తున్న భవనానికి సంబంధించి తనకు అద్దె బకాయి రూ. 2 లక్షల 10 వేల రూపాయలు, కరెంట్ బిల్లులు సుమారు రూ. 1 లక్ష 70 వేల పైచిలుక రావాల్సి ఉందని యజమాని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో కార్యాలయానికి తాళం వేయాల్సి వచ్చిందని రాంపక నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో మధ్యాహ్నం వరకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ప్రజలు బయటే వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పనుల కోసం వచ్చిన రైతులు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. "ప్రభుత్వ కార్యాలయానికే న్యాయం జరగకపోతే మామూలు ప్రజల పరిస్థితి ఏంటి..?" అంటూ యజమాని ప్రశ్నించారు. తనకు రావాల్సిన అద్దె వెంటనే



చెల్లించాలి అంటూ అధికారులను వేడుకుంటూ కార్యాలయం ముందు నిరీక్షించారు. ఘటనతో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, అద్దె భవనాల చెల్లింపులపై తీవ్ర చర్చకు తెరలేచింది

# నూతన పాలకవర్గంకి సన్మానం

నేటి సాక్షి, కొమరం భీమ్ ఆసిఫాబాద్:

ఈ రోజు ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌ని, అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఆత్మ చైర్మన్ గడ్డల సత్యన్న, డైరెక్టర్లు గాజుల జక్కయ్య, వైరగడే మారుతి, మొర్లె విశ్వనాథ్ గార్లను బూరుగూడ మాజీ సర్పంచ్ మణికొండ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త గాజుల అశోక్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణికొండ సంతోష్ మాట్లాడుతూ, నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ పాలకవర్గం ఐక్యతతో, సమన్వయంతో పనిచేసి ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.



# యువక ఆధ్వర్యంలో శ్రమదానం



- పాల్గొన్న గ్రామస్తులు, యువకులు, అఖిలపక్ష నాయకులు

**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని వివిధ వార్డులలో చేపట్టగా, మరికల్ యువకులు, గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రమదానం కార్యక్రమంలో భాగంగా పరిసరాల శుభ్రత, కాలువల శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు వంటి పనులను నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పాల్గొన్న నాయకులు, యువకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, అఖిలపక్ష నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకులు ఎల్. రాములు, రామకృష్ణ, గోవర్ధన్, బొంత మొగులయ్య, రామకృష్ణారెడ్డి, టైసన్ రాఘవేంద్ర, పెంట మీద రఘు, ల్యాబ్ నరసింహ, కురువ మల్లేష్ తదితరులతో పాటు మరికల్ యువక మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

# ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు



**నేటి సాక్షి, జగిత్యాల (విజయ్ కుమార్):** జగిత్యాల పట్టణం శ్రీ కోదండ రామాలయం సన్నిధిలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి ప్రత్యేక పండుగలలో ఒకటి అని సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు, గొబ్బెమ్మలు, పిండి వంటకాలు, పతంగులు గుర్తుకు వస్తాయని అన్నారు. ఇది ప్రకృతిని, వ్యవసాయాన్ని, కుటుంబాన్నీ, సంప్రదాయాలను ఒకే చోట కలిపే పండుగ అని అన్నారు. ఈ మూడు రోజుల పండుగ అందరికి సుఖం, సంతోషం, ఆరోగ్యం మరియు సౌభాగ్యం అందించాలని, ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శుభ భవిష్యత్తును అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ ముప్పల జలజ, రజిత, దీక్షిత, భారతి, రూప, సంధ్య, సంధ్య, స్పందన, నాగరాణి,సరోజ, శైలజ,కవిత,సునీత, రాణి, మంజుల, అరుణ,లక్ష్మీ,భార్గవి, కృష్ణవేణి, లావణ్య, శ్రీదేవి, శ్వేత, కళావతి, గాయత్రి,శిరీష, శ్రీమేధ, తదితరులు పాల్గొన్నారు.

# విజేత యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**నేటి సాక్షి-రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్): రాయికల్** మండలం భూపతిపూర్ గ్రామంలో విజేత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హై స్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల కోసం సర్పంచ్ గుర్రం భావన, ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ అన్నవేణి వేణు లు సహకిరాంచారు మొదటి బహుమతి పట్టు చీర, ద్వితీయ బహుమతి మిక్సర్ గ్రైండర్, తృతీయ బహుమతి రోటి మేకర్ లు అందజేశారు. పోటీలలో పాల్గొన్న అందరికీ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్ స్వీట్స్ పంపిణి చేశారు. పోటీలలో పాల్గొన్న 92 మందికి 300 రూపాయల విలువగల హాట్ బాక్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందించారు. మొదటి బహుమతి చిట్టెటి నిత్య పట్టు చీర, రెండవ బహుమతి సంజన మిక్సర్ గ్రైండర్, మూడవ బహుమతి మనుష రోటీ మేకర్ గెలుపొందారు. ఈ సందర్బంగా సర్పంచ్ గుర్రం భావన మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పండగ యొక్క ఉత్సాహాన్ని మరింత పెంచినటువంటి విజేత యూత్ వారందరికీ అభినందనలు తెలిపారు. యూత్ అధ్యక్షులు మామిడాల నాగరాజు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి బహుమతులు అందించిన వారికి, శ్రమ రూపేనా సహకరించిన వారందరికీ, ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన గ్రామ పంచాయతీ కార్యావర్గాన్ని యూత్ వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన, ఉపసర్పంచ్ సంజీవ చారి, వార్డ్ మెంబర్స్,నాయకులు గుర్రం మహేందర్, శేఖర్, వేణు యూత్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు రాజరెడ్డి, సలహాదారు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, యూత్ సభ్యులు, రాజేంద్ర ప్రసాద్,గుండోజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో కాషాయ జెండా ఎగరేస్తాం

- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి**




**నేటి సాక్షి-జగిత్యాల (ఇమ్మడి విజయ్ కుమార్):** జగిత్యాల నియోజకవర్గంలోని రెండు మున్సిపల్ లో కాషాయ జెండా ఎగరేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ని బీజేపీ కార్యాలయం లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల తర్వాత కన్వర్షన్ పాలిటిక్స్ బాగోతం బయటపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే ఏ పార్టీ బీ- ఫామ్ ఇస్తారో ఏ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం చేస్తారో చెప్పాలని అన్నారు.ఎమ్మెల్యే ప్రజల నాయకుడు కాదని తనకోసం పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల నాయకుడని అన్నారు. 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీతోనే ఉన్నారని యావ రోడ్ విషయం ఎందుకు నిర్లక్ష్యం చేశారని అన్నారు. యావర్ రోడ్ అభివృద్ధిని తమ సొంత రాజకీయ లబ్ధి కోసం మాత్రమే వాడుకుంటున్నారని తెలిపారు. యావరు రోడ్డుపై ఎమ్మెల్యే వైఖరి (స్టాండ్) స్పష్టం చేయాలని అన్నారు. ఓటర్ ముసాయిదా అవకతలపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం దొంగనె వెళ్లి దొంగ - దొంగ అని అనడంలా ఉందని తెలిపారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదా మరియు వార్డుల విభజనను రిజర్వేషన్ ప్రక్రియ శాస్త్రీయంగా ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. జగిత్యాల లోని కొంతమంది నాయకులు అర్ధరాత్రి వేళలో మున్సిపల్ కార్యాలయంలో కూర్చుని మార్పులు చేర్పులు చేస్తున్నారని మా దృష్టికి రావడం జరిగిందని, దీని గురించి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి,జగిత్యాల పట్టణ ఆముదరాజు, సిరికొండ రాజన్న,ముద్దం రాము, మ్యాన మహేష్,పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత,గడ్డల గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చైన్నడి మధురిమ మరియు పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శకంగా జనసేన




- **యువత అన్ని రంగాలలో రానిచ్చేలా పాలన**

**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు):** జగిత్యాల జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ బేక్కం జనార్ధన్ మరియు జగిత్యాల పట్టణ అధ్యక్షులు చింత సుదీర్,సారంగాపూర్ జనసేన పార్టీ నాయకులు ఆకుల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెర్సీ ల పంపిణి, జగిత్యాల లక్ష్మీపూర్ క్రికెట్ టీమ్ తరపున జనసేన క్రికెట్ జెర్సీలను అందచేయడం జరిగింది.యువతకు ఎల్లవేళలా వెన్నుముకగా ఉంటూ, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న జనసేన నాయకులకు మరియు మన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు.లక్ష్మీపూర్ క్రికెట్ యూత్ సభ్యుల తరపున జనసేన పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు. గోపాల్రావ్‌పేట్ గ్రామంలో, నవయుగ & న్యూ నవోదయ యువత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 38వ వార్షిక క్రికెట్ టోర్నమెంట్ (గ్రేస్ బాల్ / లెదర్ బాల్) కు జగిత్యాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్బెక్కం జనార్ధన్, చింత సుధీర్ ఆధ్వర్యంలో, జగిత్యాల సారంగాపూర్ జనసేన నాయకులు ఆకుల వెంకటేష్ గౌడ్ నాయకత్వంలోలక్ష్మీపూర్ క్రికెట్ టీమ్ తరపున జనసేన క్రికెట్ జెర్సీలను అందించి యువతకు ఎల్లవేళలా వెన్నుముకగా నిలుస్తూ,వారిని క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నజనసేన నాయకులకు మరియు మన జనసేనాని పవన్ కళ్యాణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన క్రికెట్ యూత్ సభ్యులు, మాలో జనసేన ప్రోత్సహం వాళ్ళ మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని అందించింది అని జనసేనాని కి మరోక్కసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోదా రంగనాథల కళ్యాణం



నేటి సాక్షి - రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్) : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం లో భాగంగా మంగళవారం రోజున గోదారంగనాథల కళ్యాణ మహోత్సవం పండితులు రామకృష్ణ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలందరూ గోదాదేవి అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు.అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అశ్విని జాదవ్ తిరుపతి, డాక్టర్ రఘునాథ్, అర్చకులు, నాయకులు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, సామల వేణు, కాటిపల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, కొల్లూరు వేణు, చౌడరపు శ్రీధర్, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఎంఎల్ఏ



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెల్ల బాపు):** ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నీ హైదరాబాద్ లో వారి కార్యాలయం లో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం మంజూరు అయింది అని,మినీ స్టేడియం మంజూరు అయిందని,మంజరైన విద్య సంస్థలు, స్టేడియానికి స్థలం ఇంకా గుర్తించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో అదేవిధంగా ముఖ్య మంత్రి కార్యాలయంతో ఫోన్‌లో మాట్లాడి చల్గల్‌లో వాలంతరి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం ,స్టేడియం ఏర్పాటు చేయడానికి త్వరగా స్థలం గుర్తించాలని మంత్రి కోరడం జరిగింది అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో 230 పడకల ఆసుపత్రి 204 కోట్లతో మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తి అయి అగ్రిమెంట్ కూడా అయిందని, క్రిటికల్‌కేర్ ఆసుపత్రి పనులు పూర్తి అయ్యాయని వాటి భూమిపూజ ,ప్రారంభోత్సవానికి హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి అభివృద్ధి పనులకు జగిత్యాల రావాలని కోరారని,ఈ సందర్భంగా త్వరిత గతిన స్పందించి చొరవ తీసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం



**నేటిసాక్షి, కరీంనగర్:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సమష్టిగా కృషిచేసి విజయఢంకా మోగిస్తామని కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. కరీంనగర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నిరంగాల్లో నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానన్నారు. సుడా చెర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరేపల్లి మోహన్, పాల్గొన్నారు

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**నేటి సాక్షి -జగిత్యాల(రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

**తెలుగు వారి పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు.పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలు జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## మండల అధ్యక్షునిగా ఆంజనేయులు గౌడ్



**నేటి సాక్షి మొయినాబాద్ :** మొయినాబాద్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఉప అధ్యక్షులు:ు. జితేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి: ఆలూరి రవీందర్ కార్యదర్శిలు:1- గోటూరి అనిత కార్యదర్శి -2: ఆలూరి శ్రీనివాస్ కోశాధికారి: మేన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు: సోమ నరేష్ యాదవ్, కుమ్మరి రాజు. సలహాదారులు: గౌండ్ల నిరంజన్ గౌడ్‌లను హాజరైన మెజార్టీ ఉపసర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## లేఔట్‌లో సంక్రాంతి సంబరాలు

**ముగ్గుల పోటీలుభారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం**



**నేటి సాక్షి తిరుపతి. తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ దుర్గ సముద్రం లేఔట్ (జగనన్న కాలనీ)లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి తిరుపతిలో జానపద సంక్రాంతి సంబరాల్లో మార్పు కల్చరల్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కాలనీ కోలాట బృందం బహుమతి అందుకుని సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా గుండాల గంగమ్మ ఆలయం వద్ద నరసింహారెడ్డి తో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం గుండాల గంగమ్మ ఆలయం వద్ద భారీ సంఖ్యలో మహిళలు ముగ్గులు పోటీలు పాల్గొన్నారు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విజేతలకు కామసాని నరసింహా రెడ్డి దంపతులు, గ్రామ పెద్దలు బహుమతులనుఅందజేశారు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోలాటం బృందానికి యూనిఫాం అందజేశారు

## ఎంపిఎల్ క్రికెట్‌ని ప్రారంభించిన చల్మెడ



**నేటి సాక్షి- మేడిపల్లి:** మేడిపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఎంపిఎల్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్‌ని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, స్వయంగా మైదానంలో టాస్‌వేసి అట్టహాసంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా చల్మడ లక్ష్మీనరసింహారావు, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు,మేడిపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశవేని కృష్ణ, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, వార్డు సభ్యులు మోతే కౌసల్య, చారి బాబు,గాడి పెల్లి మానస, బాబుగౌడ్, పంచారి రాజశేఖర్,మేకల రంజిత్,దోజ్ రాకేష్, కేతవేణి రాజేష్, తునికి రాజు, భూమల్ల మల్లేష్, కోఆప్షన్ సభ్యులు నీలం నవీన్,ఆర్మూరి హరీష్,ఎండి అన్సర్, ,కార్యనిర్వాహక బృందం ఎండి మొభీన్,నాగరాజు, రామస్వామి,ఎండి సాజిత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, కరీంనగర్:** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. గంగాధర మండలం ర్యాలపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గరిగంటి కరుణాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వంతంగా రూ.3 లక్షలు, ప్రభుత్వం తరపున రూ. లక్ష బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు

- విజయవంతమైన భవిష్యత్తుకు పునాది...
- గొల్లపల్లి ప్రీమియర్ లీగ్ ను అట్టహాసంగా ప్రారంభించిన నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి...



**నేటి సాక్షి, జగిత్యాల,(గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండలం రాపెల్లి గ్రామంలో ఆర్గనైజింగ్ కేఫా సంతోష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా అట్టహాసంగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్న గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూ యువత కృషి పట్టుదలతో కష్టపడి క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు లభిస్తుందని, క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అవి ఆరోగ్యకరమైన జీవితానికి, విజయవంతమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి వంటివి సాధించవచ్చని ఇవి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని అంతేకాకుండా జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో పాల్గొనలని యువతకు తన పూర్తిసహకరం ఎల్లప్పుడూ ఉంటుందని అదేవిధంగా ఈ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# బిజెపి కార్యవర్గ సమావేశం



**నేటి సాక్షి - జగిత్యాల(పూరెళ్ల బాపు):** జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జగిత్యాల నియోజక వర్గంలోని జగిత్యాల, రాయికల్ రెండు మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పని చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక కన్వర్షన్ పాలిటిక్స్ కు సంబంధించిన అసలు బాగోతం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ఏ పార్టీ బీ-ఫామ్ ఇవ్వబోతున్నారు? ఏ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు? ఈ విషయంలో ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రజల నాయకుడు కాదని, తన కోసం పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల నాయకుడిగా మారారని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలతోనే కొనసాగిన ఎమ్మెల్యే, యావరు రోడ్డుల అంశాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. యావరు రోడ్డు విషయంలో ఎమ్మెల్యే తన వైఖరిని (స్టాండ్) స్పష్టంగా ప్రకటించాలని డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదాలో జరిగిన అవకతవకలపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం-దొంగనే వెళ్లి దొంగ దొంగ అని అరవడంలా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదా, వార్డుల విభజన, రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిగా శాస్త్రీయంగా, రాజకీయాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జగిత్యాలలో కొంత మంది నాయకులు అర్ధరాత్రి వేళ మున్సిపల్ కార్యాలయంలో కూర్చుని మార్పులు-చేర్పులు చేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను బలపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి, జగిత్యాల మున్సిపాలిటీలో కాషాయ జెండా ఎగరవేసే దిశగా పార్టీ శ్రేణులు సమష్టిగా పని చేస్తాయని డాక్టర్ బోగ శ్రావణి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి, జగిత్యాల పట్టణ ఆముదరాజు, సిరికొండ రాజన్న,ముద్దం రాము, మ్యాన మహేష్,పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత,గడ్డల గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చైన్నడి మధురిమ పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

- కలెక్టరేట్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు
- ముగ్గులPOSH చట్టం-2013పై అవగాహన



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంప్రదాయాలకు ప్రతీక అయిన ముగ్గులను సామాజిక అవగాహనతో మేళవిస్తూ, "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం - 2013 (ూాూాం ూాష్)" అంశాన్ని థీమ్‌గా తీసుకుని ఈ పోటీలు నిర్వహించడమంతా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా కలెక్టర్ దంపతులు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత అవసరం

అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంబంధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా POSH చట్టం-2013పై అవగాహన గోడ పత్రికను (Poster) జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

### ar చట్టంపై విస్తృత అవగాహన

జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ పీపీటీ (PPT) ప్రెజెంటేషన్ ద్వారా POSH చట్టం-2013 యొక్క ప్రాముఖ్యతను, ఫిర్యాదుల స్వీకరణ విధానం, పరిష్కార ప్రక్రియలను వివరించారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ICC) ఏర్పాటు ఎంత ఆవశ్యకమో అధికారులకు, ఉద్యోగులకు స్పష్టంగా తెలియజేశారు.

### విజేతలకు బహుమతులు

సృజనాత్మకతతో పాటు చట్టం యొక్క భావాన్ని ముగ్గుల రూపంలో ప్రతిబింబించిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు: థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికిప్రోత్సాహక బహుమతులు: పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భద్రత కార్యక్రమం ప్రారంభించిన ఎస్సై




- Arrive Alive కార్యక్రమాన్ని ప్రారంభించిన గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):**Arrive Alive రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనలతో ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం చిలువకోడూరు గ్రామంలో మంగళవారం రోజున నుండి 10 రోజుల పాటు నిర్వహించనున్న ూతీతీఱజవ ూశ్రీఱజవ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాల్సిన సూచిస్తూ, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చిలువకోదూర్ గోవిందపల్లి దట్నూర్ చందోలి గ్రామల సర్పంచులు చిలువకోడూర్ గ్రామ ప్రజలు సుమారు 60 మంది మరియు గొల్లపల్లి పోలీస్ సిబ్బంది హాజరైనారు.

# సంక్రాంతి కానుక అందజేసిన టిడిపి



**నేటి సాక్షి తిరుపతి.తిరుపతి:** తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ వార్తాల శివ యాదవ్ తన సొంత నిధులతో సంక్రాంతి కానుకలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ చిరు ఉద్యోగులు కూడా ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని ఉద్దేశంతోనే ఈ చిన్న కానుకలను తన సొంత నిధులతో అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రాష్ట్ర అభివృద్ధికి, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతర కృషి చేస్తున్నారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణయ్య, నాగరాజు యాదవ్, మునస్వామి యాదవ్, చెంచు రామ యాదవ్, ఖలీల్, సైసా, గురునాథం ఆచారి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చేరువ కానున్న మెరుగైన వైద్య సేవలు

- చిత్తూరు పార్లమెంటుకు 249 కొత్త గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు
- రూ.63.692 కోట్లతో ఆరోగ్య వసతుల అభివృద్ధి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు లేఖ ద్వారా తెలియజేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి
- మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

**నేటి సాక్షి - తిరుపతి,చిత్తూరు** నిరుపేదలకు సైతం నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా గ్రామీణ వైద్య కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంతో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి 249 గ్రామీణ వైద్య కేంద్రాలు మంజూరయ్యాయి. ఈ కేంద్రాల నిర్మాణంతో పాటు ఆరోగ్య వసతుల అభివృద్ధికి రూ. 63.692 కోట్ల వ్యయం చేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఓ లేఖ ద్వారా తనకు తెలియజేశారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

**మంజూరైన ఆరోగ్య కేంద్రాల వివరాలు**

విలేజ్ హెల్త్ క్లినిక్స్ - 249
బ్లాక్ పబ్లిక్ యూనిట్స్ - 18
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - 2
ఏకీకృత ప్రజారోగ్య కేంద్రాలు - 1

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు కానున్న ఈ గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు పేద ప్రజల పాలిట ఆరోగ్య సంజీవినిలా మారనున్నాయని పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన



రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు తాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

# ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం




- సీఐ వీరబాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన
- 'ఆరైవ్ లైవ్' కార్యక్రమానికి మొకిల గ్రామంలో శ్రీకారం

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి - సీఐ వీరబాబు

- ప్రమాదాలేని గ్రామంగా మొకిలను తీర్చిదిద్దాలి
- ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి శంకర్పల్లి :** శంకర్‌పల్లి మండల పరిధిలోని మొకిల గ్రామపంచాయతీలో మంగళవారం మోకిలా పోలీస్ స్టేషన్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన 'ఆరైవ్ లైవ్' కార్యక్రమాన్ని 10 రోజుల పాటు ప్రతిరోజూ ఒక కార్యక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున మొకిల గ్రామపంచాయతీలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రైట్ వే, యూ-టర్న్, సీట్ బెల్ట్ తదితర ట్రాఫిక్ నియమాలపై వివరించారు. ప్రమాదాలు లేని గ్రామంగా మొకిల గ్రామాన్ని తీర్చిదిద్దాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం హెల్మెట్ తో బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, మోకిలా ఎస్సైలు కోటేశ్వరరావు, రాములు, చెన్నారెడ్డి, సాయి కృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ చిట్టంపల్లి శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం, గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా క్రికెట్ టోర్నమెంట్

- గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తాం... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్
- ఎం పి ఎల్ క్రికెట్ విజేతగా పెద్దతయ్యూరు జట్టు



**నేటి సాక్షి తిరుపతి:** ఎస్ఆర్ పురం మండలంలోని మెదవాడ పంచాయతీ మర్రిపల్లి గ్రామం వద్ద నిర్వహిస్తున్న ఎంపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంటు గత ఐదు రోజులుగా నిర్వహించారు మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేశారు.. అనంతరం ఫైనల్ మ్యాచ్లో పెద్ద తయ్యూరు జట్టువిజేతగా నిలిచింది కార్వేటి నగరం మండలం గోపిశెట్టిపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మొదటి బహుమతి పొందిన పెద్దతయ్యూరు జట్టుకు నగదు 40000 రూపాయలు నగదును అందించారు అలాగే కప్పును కూడా అందించారు, రన్నర్ గా నిలిచిన గోపిశెట్టిపల్లి జట్టుకు 20వేల రూపాయలు నగదు బహుమతితో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అనిల్ కుమార్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నవీన్ కుమార్ అవార్డుతో పాటు మెడల్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలను క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆస్వాదించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడ అభివృద్ధి కోసం నియోజకవర్గ స్థాయిలో అతి త్వరలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొదటి బహుమతి స్పాన్సర్ గా సాఫ్ట్వేర్ బాలు వ్యవహరించారు అలాగే ఈ ఎంపీ ఎల్, క్రికెట్. ఆర్గనైజర్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమల, మహేష్, ప్రణయ్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జ్ రాజేంద్ర, టిడిపి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు ఎస్ఆర్ పురం మండలం సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, పుల్లూరు తరుగు బాబు, జలేంద్ర నాయుడు గజేంద్ర ఖాదర్ బాషా, సురేష్ గుండయ్య మునిరత్నం రెడ్డి, తదితరులు .

# టోర్నమెంట్ మొదలు పెట్టిన వైస్సార్సీపీ

**వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కోలారు వెంకట ప్రకాష్**



**నేటి సాక్షి తిరుపతి వెదురు కుప్పం:** మండలంలోని సిఆర్ కండ్రిగ లో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని షటిల్ టోర్నమెంట్ ను వైఎస్సార్ సిపి నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షుడు కోలారు వెంకట ప్రకాష్ టాస్ వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షటిల్ టోర్నమెంట్ తో సంక్రాంతి సంబరాలు ముందుగానే మొదలయ్యాయని, బంధాలను బలోపేతం చేసే ఈ సంక్రాంతి పండుగ కు నిర్వాహకులు తీసుకున్న ఈ నిర్ణయం అభినందించదగిందని తెలిపారు టోర్నమెంట్ నిర్వాహకులు ఢిల్లీ, టీచర్ శ్రీరాములు,వై మధు, చిరంజీవి, బాల, వర్మ, రమేష్, సురేష్ అందరు కలిసి కట్టుగా ఈ కార్యక్రమం జరపడం చాలా ఆనందం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం పురంధర్ రెడ్డి, ప్రైవేట్ ప్రాక్టిషనర్ దేవరాజులు, మెడికల్ షాప్ మునిరత్నం, అధ్యాపకులు మునస్వామి ,గుండుపల్లి లోకేష్ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**నేటి సాక్షి-మేడిపల్లి:** ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దయాకర్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రవీణ్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్,సహాయ కార్యదర్శి ఎండి రహీం,కోశాధికారి అశోక్, గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి, గౌరవ సలహాదారు ఎండి రఫీ, కార్యవర్గ సభ్యులు వజ్ర లింగం,గంగ నర్సయ్య, రమేష్,అనిల్,చిరంజీవి,ప్రకాష్, వేణు, సాయి, పాల్గొన్నారు.

# చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు అండగా అందజేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను, మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పట్టణలోని ఎస్వీ గార్డెన్ లో 600 మంది లబ్ధిదారులకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి, మంగళవారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు రూ.6 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం ఆర్ఎఫ్ చెక్కులము అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల తహశీల్దర్లు, ఎంపిడిఓ లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ ప్రారంభించిన ఎస్సై




**నేటి సాక్షి-మేడిపల్లి** రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఆదేశానుసారం ఎస్పి అశోక్ కుమార్, సూచన మేరకు ఈరోజు అరైవ్ అలైవ్ ( Arrive Alive) కార్యక్రమాన్ని మేడిపల్లి మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. ఈనెల 13 నుండి 24 తేదీ వరకు పది రోజులు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎంపీడీవో అంజుమ, పాల్గొని రోడ్డు భద్రత విషయంలో పోలీసు శాఖ సూచనలు తప్పక పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడిపల్లి ఎస్సై మాట్లాడుతూ యువత తాగి వాహన నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లాంటివి చేయకూడదని సూచించారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, యువత గురించి మాట్లాడుతూ నెత్తురు మండే శక్తులు మీరై. మీరు శాసిస్తే విశ్వమే హస్తగతం అవుతుంది.పుడమి తల్లి కన్నీటి దారలు పుష్పరాశులవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, ధోనిపాల శంకర్,ప్రకాష్, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దేశవేని కృష్ణ, రాజశేఖర్, హరీష్,చారి బాబు, మల్లేష్,యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు భారీ రాజకీయ ఎదురుదెబ్బ

- జిల్లా యువ నాయకులంతా భారత రాష్ట్ర సమితిలోకి చేరిక
- మాలోత్ కవిత సమక్షంలో కాంగ్రెస్ జిల్లా యువ కార్యదర్శి పార్టీ మార్పు
- కురవి మండలంలో కాంగ్రెస్ బలహీనత - బీఆర్ఎస్ బలవృద్ధి



**నేటి సాక్షి - మహబూబాబాద్(భూక్యా రవి నాయక్):** మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరోసారి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. జిల్లా యువ కాంగ్రెస్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కురవి మండలం బంచరాయి తండా గ్రామానికి చెందిన వాంకడోత్ శ్యామ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి అధికారికంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. మాజీ ఎంపీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత గారి సమక్షంలో ఆమె కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్యామ్ కుమార్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత గారు మాట్లాడుతూ, యువతే రాబోయే రాజకీయ భవిష్యత్తు అని పేర్కొంటూ, యువ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

### యువ కాంగ్రెస్ విభాగానికి భారీ నష్టం

శ్యామ్ కుమార్‌తో పాటు యువ కాంగ్రెస్‌కు చెందిన బాదావత్ సైదులు, లూనావత్ గణేష్, బానోత్ అరవింద్, ప్రమోద్ ఒకేసారి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సమూహ చేరికలతో యువ కాంగ్రెస్ విభాగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### గ్రామస్థాయిలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ

ఈ చేరికలతో కురవి మండలం సహా పరిసర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని, గ్రామగ్రామాన యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, యువత సమస్యలను పట్టించుకోకపోవడమే ఈ రాజకీయ మార్పులకు ప్రధాన కారణమని కొత్తగా చేరిన నాయకులు పేర్కొన్నారు.

### పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ రాష్ట్ర నాయకులు గూగులోతు రవి నాయక్, కొత్తూరు (జి) మాజీ మండల పరిషత్ సభ్యులు భూక్య వీరు నాయక్, మాజీ సర్పంచ్ లూనావత్ శరత్, నాయకులు లూనావత్ శంకర్, తీగల నవీన్, చిన్నగూడూరు మండల సామాజిక మాధ్యమాల అధ్యక్షులు బాదావత్ సురేష్ తదితరులు పాల్గొని నూతనంగా చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. యువ నాయకుల వరుస చేరికలతో మహబూబాబాద్ జిల్లా రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ మరింత బలపడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద హెచ్చరికగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఘనంగా భోగి రంగోలి సంబరాలు

- మహిళల ప్రతిభకు ఘన సత్కారం





**నేటి సాక్షి - తిరుపతి రామచంద్రాపురం:** భోగి-సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చుట్టుగుంట రామాపురం గ్రామంలో మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేలా రంగోలి (ముగ్గుల) పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రామాపురంలోని లోకమాతపురం గ్రామ సచివాలయం సమీపంలోని వినాయక గుడి వద్ద జరిగిన ఈ భోగి రంగోలి సంబరాల్లో గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను చాటుకున్నారు. రంగుల మేళవింపులతో రూపొందించిన అందమైన ముగ్గులు పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూర్చాయి.

### సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం

మన సంప్రదాయాలను కాపాడుతూ పండుగ శోభను రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో కొట్టే నరసింహా రెడ్డి, కొల్లంగుంట ముని రామిరెడ్డిల ఆధ్వర్యంలో, యువత సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

### ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చిన్నబాబు, సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

### విజేతల వివరాలు

ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.

**ప్రథమ బహుమతి: కె. రమ్య - రైస్ కుక్కర్**
**ద్వితీయ బహుమతి: భానుప్రియ - హాట్ బాక్స్**
**తృతీయ బహుమతి: లక్ష్మీప్రియ**
**నాలుగో బహుమతి: మహేశ్వరి**

అలాగే పోటీల్లో పాల్గొన్న 65 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.500 విలువైన కూపన్లు అందజేసి అభినందించారు.

### మహిళల కళాత్మక ప్రతిభకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భోగి-సంక్రాంతి పండుగను మహిళల భాగస్వామ్యంతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ రంగోలి పోటీలను నిర్వహించామని తెలిపారు. మహిళల కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, మహిళలకు మరపురాని అనుభూతిని అందించిందన్నారు.

### పాల్గొన్నవారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పసుపులేటి విజయ్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కోరా హరిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, కొట్టే ధనుంజయ రెడ్డి, తిమ్మాపురం మధు రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, డి. హరిప్రసాద్, చెరుకూరి రవి, గోపినాథ్ రెడ్డి, పులిచర్ల రాజారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, నీలకంఠ, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- రాయికల్ ఎస్సై సుధీర్ రావు



**నేటి సాక్షి - రాయికల్(ఇమ్మడి విజయ్ కుమార్):** రాయికల్ లో మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ను ఎస్సై సుధీర్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభగల క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ జిల్లా స్థాయిలో అన్ని మండల కేంద్రాలను కలుస్తూ వారం రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.

### యువతకు సువర్ణ అవకాశం

ఎస్సై సుధీర్ పేర్కొన్నారు, యువత తమ క్రీడా ప్రతిభను సద్వినియోగం చేసుకోవడానికి సీఎం కప్ పోటీలు అత్యుత్తమ అవకాశమని, గ్రామీణ స్థాయి విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తి విధంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం

క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి ప్రతి మండల కేంద్రంలో టార్చ్ ర్యాలీ కొనసాగుతుందని వివరించారు.

### పాల్గొన్న ముఖ్యతన్యులు

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ, జగిత్యాల జిల్లా డివైఎస్ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేశ్, పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్, రాజేష్, బత్తిని భూమయ్యలిలి, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల్ రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్, ఆమెత్యు కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య, కుంబాల శ్రీనివాస్, నాయకులు మహిపాల్, దివాకర్, భూమా గౌడ్, మున్ను, రవి కాంత్, శ్రీధర్, భూమేష్‌లిలి తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌గా రాము




**నేటి సాక్షి, నల్లబెల్లి :** నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన నంగునూరి రాము, కొన్ని సంవత్సరాల పాటు 108 అంబులెన్స్ సర్వీసులో ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ప్రజాసేవకుడు.నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రేడ్ ల్యాబ్ టెక్నీషియన్‌గా నియమితులయ్యారు.108 సర్వీసులో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడిన రాము, ఇప్పుడు ల్యాబ్ రంగంలో సేవలందించనున్నారు.ఈ సందర్భంగా స్థానికులు అభినందాలు తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య శాఖ అధికారులు నియామక ఆదేశాలు అందజేశారు.రాము యొక్క అంకితభావం గ్రామ ప్రజలకు మరింత ఆశీర్వాదంగా మారనుంది.ఈ సమాచారం స్థానికులలో సంతోషాన్ని రేకెత్తించింది.నల్లబెల్లి పీహెచ్‌సి జట్టుకు ఈ కొత్త సభ్యుడు బలం చేకూర్చనున్నాడు.ప్రజాసేవలో ముందుండే రాముకు భవిష్యత్ రోజుల్లో మరింత గొప్ప సేవలు గుర్తించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## రాఘవపట్నం సేవా సేవాసమితి

**నేటి సాక్షి, జగిత్యాల,(గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందినటువంటి ఉతేమ్ వెంకయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు దయా హృదయం తో తోచిన విధంగా ఆర్థిక సహాయం మొత్తం 15500అక్షరాలా పదిహేను



వేల ఐదు వందల రూపాయలు వారి కుటుంబం కి అందచేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేయడశీ జరిగింది.ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులె మిన్న ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ , కొలకాని జలంధర్,కాసారపు ప్రవీణ్ గౌడ్, కాళ్ళ రమేష్ రాఘవపట్నం సేవా సమితి అడ్మిన్ శ్రీపతుల శంకరయ్య కొండ రాజు రామ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన

**నేటి సాక్షి తిరుపతి, తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. తుమ్మల గుంట గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆలయం



ముందు ప్రత్యేక అలంకరణగా నిలిచాయి. ఆ ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుబ్బిరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**నేటి సాక్షి కొండాపూర్:** గునుకుల కొండాపూర్ గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మన గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆర్గనైజర్ సుధగోని సాయి తేజ ఉపసర్పంచ్ రాజు గ్రామ కార్యదర్శి రాజేష్ సభ్యులు చోక్కల సంగీత శ్రీనివాస్ పరుశురాం బూట్ల శ్రీలత సంపత్ హనుమండ్ల యాదగిరి సొల్లు హరీష్ లింగంపల్లి రేణుక క్రాంతి కొరివి నాగమ్మ కొంకటి గణేష్ శివ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలు సంక్రాంతి సంబరాలు ఉలిక్కిపడేలా ఆ ముగ్గుల ద్వారా మహిళలు ఏర్పాటు చేశారుతదితరులు పాల్గొన్నారు

# క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి....



- యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలి
- రోడ్డు భద్రతలపై యువతకు అవగాహన
- ఎస్సై సుధీర్ రావు

**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** ప్రజలు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా మీరు గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుధీర్ రావు అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో యువత, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు. రాయికల్ పట్టణంలో నిర్వహిస్తున్న రాయికల్ లోకల్ క్రికెట్ టీం క్రీడాకారులకు క్యాప్ లను అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియో గించాలని సూచించారు. పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున,మండల పంచాయతీ అధికారి సుష్మ,ఏ ఎస్సై దేవేందర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నాయకులు కొయ్యేడి మహిపాల్,కొల శ్రీనివాస్, తురగ శ్రీధర్ రెడ్డి, రాకేష్ ,ప్రసాద్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలి

- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పని చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు పిలుపునిచ్చారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసిఫాబాద్‌లో తొలిసారిగా జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయదలచిన ఆశావహులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో లేదా డీసీసీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని గెలుపు సాధించే అభ్యర్థులకు బీ-ఫారం కేటాయిస్తామని తెలిపారు. కావున ఇప్పటి నుంచే ప్రతి వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాధవేణి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, దుర్గం సోమయ్య, నాంపల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మారుతి పటేల్, విశ్వనాథ్, ఫైసల్, తారీఫ్, జావేద్, కార్తీక్, భీంరావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం పేరుతో అణచివేతేనా..?

- దోర్నకల్ మహిళా ఎస్ఐ తీరుపై మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఉగ్ర విమర్శలు
- అమాయకులే టార్గెట్ - పోలీసుల లేనిపోని కేసులు రాజకీయం
- దోర్నకల్ అంతటా పోలీస్ దౌర్జన్యాలపై ప్రజల ఆగ్రహం

**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవినాయక్):** దోర్నకల్ నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ దారి తప్పుతోందని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తీవ్రంగా ధ్వజమెత్తారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు అదే చట్టాన్ని కర్రలా మార్చుకుని సామాన్య ప్రజలపై దాడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి మండలంలోనూ ఒకే తంతు కొనసాగుతోందని, చిన్న విషయాలను పెద్ద నేరాలుగా చిత్రీకరిస్తూ అమాయకులపై వరుసగా కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ప్రజలు అవమానాలు, భయాందోళనలు ఎదుర్కొంటున్నారని, జీవనోపాధి కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం మారిందనే అహంకారంతో, అధికార పార్టీ అండ ఉందనే ధీమాతో కొందరు అధికారులు చట్టాన్ని తమ స్వంత ఆయుధంగా వాడుకుంటున్నారా అని డీఎస్ రెడ్యానాయక్ ప్రశ్నించారు. చట్టం బలహీనుడికి బరువుగా, అధికారులకు తేలికగా మారిందా అని తీవ్రంగా నిలదీశారు. దోర్నకల్ మహిళా ఎస్ఐ వ్యవహారం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోందని, ఫిర్యాదులను పట్టించుకోకుండా బెదిరింపులు, అనవసర కేసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే భయానికి కారణమవడం దురదృష్టకరమన్నారు.

ఇకపై కూడా ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల తరఫున రోడ్డెక్కే పరిస్థితి తప్పదని డీఎస్ రెడ్యానాయక్ హెచ్చరించారు. అమాయకులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, పోలీస్ అక్రమాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దోర్నకల్ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, చట్టం పేరుతో జరిగే దౌర్జన్యాలకు గట్టి సమాధానం తప్పదని ఆయన స్పష్టంగా హెచ్చరించారు.

# రోడ్డు భద్రతాతప్పనిసరిగా పాటించాలి

- జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్
- జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం ఈ రోజు నుండి ఈ నెల 24 వరకు నిర్వహణ
- ప్రజల రక్షణ, భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా "అరైవ్ అలైవ్ (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ)" రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించబడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడతాయని వివరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వంటి కారణాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటికి దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం ఈ రోజు నుండి ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఈరోజు జిల్లా లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించిన ప్రాంతాలు :

**రెబ్బెన (SI) - గంగాపూర్**
**కాగజ్‌నగర్ రూరల్ (SI) - కోయవాడ, బారేగూడ**
**తిర్యాణి (SI) - సుంగాపూర్**
**కౌటాల (CI SI కౌటాల) - కౌటాల, తలోడి**
**సిర్పూర్ టీ (ాx) - సిర్పూర్ టీ**
**పెంచికల్‌పేట్ (SI) - ఎల్లూర్, ఎల్కపల్లి, పెంచికల్‌పేట్**
**చింతల మానేపల్లి (CI SI CMPly) - డబ్బా, బాబాపూర్, బాలాజీ**
**అనుకోడా కేరమేరి (SI) - కేస్లాగూడ, కొఠారి, సాకడ**
**సిర్పూర్ యూ (CI SI సిర్పూర్ యూ) - సిర్పూర్ యూ మండల కేంద్రం**
**కాగజ్‌నగర్ టౌన్ (DSP కాగజ్‌నగర్, SI KZR టౌన్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన్, కాగజ్‌నగర్ టౌన్**
**ఆసిఫాబాద్ టౌన్ (DSP CI) - మోతుగూడ**

## రోడ్డు అరైవ్ అలైవ్ కార్యక్రమం

**బుగ్గారం ఎస్సై జి సతీష్**



**నేటి సాక్షి, జగిత్యాల, (గుండ ప్రశాంత్ గౌడ్):** తెలంగాణ రాష్ట్ర డీజీపీ ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన Arrive Alive కార్యక్రమం 10 రోజులు పాటు నిర్వహించనున్న Arrive Alive రోడ్డు భద్రత కార్యక్రమం అందులో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనలతో ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో ఎస్సై జి సతీష్ ఆధ్వర్యంలో గోపులాపూర్ రోడ్డు భద్రత అవగాహన గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎస్సై జి సతీష్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతలు పాటించాలని ముఖ్యంగా హెల్మెట్లు మరియు సీట్ బెల్ట్ లు ధరించాలని, తాగి వాహనాలను నడపడం మితిమీరిన వేగం, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ వంటి పనులు చేయకూడదని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని వారితోపాటు వారి కుటుంబ సభ్యుల ప్రాణాలకు భద్రత కల్పించవచ్చని అవగాహన కల్పించడం జరిగినది. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ వంతు బాధ్యతగా అరైవ్ అలైవ్ లక్ష్యాలను సాధించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ పరమేష్ సాజిత్ గ్రామ ప్రజలు వ్యాపారులు పాల్గొనడం జరిగినది

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

**బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**నేటి సాక్షి మంచిర్యాల:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే విబి వీరాంజీ బిల్లు పెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ అన్నారు బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించాలని గిరిజనులు వెనుకబడిన తరగతులకు ఉపాధి లభించేలా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని వికసిద్భారత్ 20047 జాతీయ దర్శనికతకు అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి కొత్త ప్రేమ వర్క్ సిద్ధం చేయడానికి సిద్ధం చేయడమైంది ఈ చట్టం మహాత్మా గాంధీ ఆదర్శాలకు అనుగుణంగా ఉంది ఇంకా రామరాజ్య స్థాపనకు మార్గం చేస్తుందని ఆయన అన్నారు కాబట్టి ప్రజలకు వందరోజుల ఉపాధి నుండి 125 రోజులకు పెంచి పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఎస్సీ ఎస్టీలకు అడవి ప్రాంతీయులకు ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ లభిస్తుందని వ్యవసాయదారులకు ఈ చట్టాన్ని అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయం సుగుమం కాబోతుంది కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని నమ్మకుండా దేశ అభివృద్ధికి సహకరించాలని కోరారు. చెన్నూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్,కొండపాక చారి, తలారి రాజయ్య, మాణిక్ రౌత్ శంకర్,తగరం మధు రాజు, అడప శ్రీనివాస్, దుర్గ ప్రసాద్, ముత్యాల శ్రావణి, ఎడ్ల స్వరూప, నటరాజ్, చెన్న శ్రీకాంత్,సాయి కృష్ణ, వెంకన్న, ప్రశాంత్ తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదారంగనాధుల కల్యాణ మహోత్సవం



**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదారంగనాధుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఘంటానాదాలు, వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య కల్యాణోత్సవం అత్యంత శోభాయమానంగా కొనసాగింది. ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవ మూర్తులను సంప్రదాయ పద్ధతిలో శోభాయాత్రగా తీసుకువెళ్లి, అనంతరం కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### విశేష అలంకరణలు, భక్తుల సందడి

కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి, దివ్యంగా తీర్చిదిద్దారు. అర్చకులు మంత్రోచ్చారణల మధ్య కంఠసూత్ర బంధనం నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, వృద్ధులు పాల్గొని స్వామివారి దర్శనం కోసం దీర్ఘ క్యూలలో నిలబడ్డారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదానం, పానీయాల సరఫరా సహా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

### భజనలు, సంకీర్తనలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

కల్యాణ మహోత్సవం సందర్భంగా భజనలు, సంకీర్తనలు, హారతీ కార్యక్రమాలు నిర్వహించగా, భక్తుల "గోవిందా గోవిందా" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని అర్చకులు ఆకాంక్షించారు. ఈ గోదారంగనాధుల కల్యాణ మహోత్సవం కోరుట్ల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేసింది.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం

## కోరుట్ల సీఐ సురేష్ బాబు హెచ్చరిక

## రోడ్డు భద్రతలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టమైన సందేశం



**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణంలో జరుగుతున్న 'అరైవ్–అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ..'హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం ప్రాణాంతకమని' హెచ్చరించారు.

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే సంకల్పంతో ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర డీజీపీ మరియు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో "ఎరైవ్ అలైవ్" అనే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న అనవసర మరణాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. కోరుట్లలోని ఐబీ రోడ్డు పక్కన ఉన్న కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీసు అధికారులు, పట్టణ ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద మరణాలకు హెల్మెట్ లేకపోవడమే.

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలకు హెల్మెట్ లేకపోవడమే ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తలకు తగిలే గాయాలు గణనీయంగా తగ్గుతాయని, ఇది జీవితాన్ని కాపాడే ఒక చిన్న కానీ అత్యంత ప్రభావవంతమైన రక్షణగా ఆయన వివరించారు.

### హెల్మెట్ లాగా..సీట్ బెల్ట్ కూడా ముఖ్యమే.

ఇదే క్రమంలో ఆయన మరిన్ని ముఖ్యమైన సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఎంత ముఖ్యమో.. నాలుగు చక్ర వాహనాల్లో సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం కూడా తీవ్ర ప్రమాదానికి దారితీస్తుందని గుర్తుచేశారు. మద్యం సేవించి వాహనం నడపడం "ల్యాండ్‌మైన్‌పై నడిచినట్లు" అని అత్యంత తీవ్రంగా విమర్శించారు. వాహనం నడుస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా మానేయాలని ప్రతి పౌరుడినీ విజ్ఞప్తి చేశారు.

### ప్రజల జీవితాలు కాపాడటమే పోలీసు శాఖ లక్ష్యం

ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ, "ప్రజలు సురక్షితంగా ఉంటేనే మేము వారిని నిజంగా రక్షించగలమని" అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ఇందుకోసం పోలీసు శాఖ నిరంతరం ప్రయత్నిస్తోందని తెలిపారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు అన్నీ ప్రజల జీవితాలను కాపాడటానికే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ చర్యలను శిక్షగా కాకుండా రక్షణ చర్యగా భావించాలని ప్రజలందరినీ కోరారు. ఈ అవగాహన కార్యక్రమం 10 రోజుల పాటు కొనసాగుతుందని, ఈ కాలంలో హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం తాగి వాహనం నడపకుండా ఉండటం వంటి ముఖ్యమైన సందేశాలను ప్రతి ఇంటికీ చేరవేయడం జరుగుతుందని సీఐ సురేష్ బాబు తెలిపారు. కోరుట్ల పట్టణ ప్రజలు ఈ అవగాహనను స్వీకరించి, రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హెల్మెట్ లేని ప్రయాణం కేవలం చట్ట ఉల్లంఘన కాదు, అది స్వయంగా తన జీవితాన్ని ప్రమాదంలో పడేసుకునే చర్య అని సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిలు పదేపదే నొక్కి చెప్పారు. ఈ సందేశం కోరుట్లలోనే కాకుండా, తెలంగాణ మొత్తం ప్రజలకు ఒక హెచ్చరికగా మారాలని ఆయన కోరుకుంటున్నామన్నారు.

# సర్పంచుల ఫోరంలో తీవ్ర విభేదాలు

## ఒకే సంఘంలో ఇద్దరు అధ్యక్షుల ప్రకటనలు

## సర్పంచుల ఐక్యతపై ప్రశ్నార్థకం

**నేటి సాక్షి - రాయికల్(ఇమ్మడి విజయ్ కుమార్):** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలో సర్పంచుల ఫోరం తీవ్ర విభేదాల కారణంగా చీలిపోయినట్లు కనిపిస్తోంది. మండలంలోని 32 గ్రామాల సర్పంచులు రెండు వర్గాలుగా విడిపోయి, ఎవరికి వారే సర్పంచుల ఫోరం అధ్యక్షులమని ప్రకటించుకోవడం స్థానిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ పరిణామాలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి. ఇటీవల నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో ధావన్‌పెల్లి గ్రామ సర్పంచ్ మాలోవత్ ప్రసాద్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఒక వర్గం ప్రకటిస్తుండగా, మరో వర్గం వేరొక వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటిస్తూ తమదే అధికారిక ఫోరమని దావా చేస్తోంది. రెండు వర్గాలు సోషల్ మీడియా వేదికగా తమ ఎన్నికలకు సంబంధించిన పత్రాలను విడుదల చేస్తూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితి గ్రామస్థాయి పాలనా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు

గత శనివారం జరిగిన ఎన్నికల్లో మాలోవత్ ప్రసాద్ అధ్యక్షుడిగా, మైతాపూర్ సర్పంచ్ తలారి నాగమణి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు సమాచారం. అయితే ఈ ఎన్నికల అనంతరం కూడా విభేదాలు తగ్గకపోవడం, మరో వర్గం స్వతంత్రంగా తమ కార్యవర్గాన్ని ప్రకటించుకోవడం గమనార్హం. ఈ విభేదాల వెనుక అధికార–ప్రతిపక్ష రాజకీయ శక్తుల అంతర్గత పోరాటాలు, రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన బలప్రదర్శనలు ఉండవచ్చన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం సర్పంచులు ఏకతాటిపై ఉండాల్సిన సమయంలో, ఈ చీలికలు మండల స్థాయిలో సమన్వయాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారిక స్పష్టత అవసరం

ప్రస్తుత పరిస్థితుల్లో ఏ వర్గమే అధికారిక సర్పంచుల ఫోరమో తేల్చేందుకు మండల పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులు లేదా సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన ప్రకటన రావాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ విభేదాలు త్వరగా పరిష్కారమై, సర్పంచులు ఐక్యంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఈ చీలికలు రాజకీయ స్థాయిలోనే కాకుండా, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని మండలవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

# కోరుట్లలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ





## ● జర్నలిజానికి నూతన శక్తి

**నేటి సాక్షి - కోరుట్లలి( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల సీఐ సురేష్ బాబు మరియు ఎస్ఐ చిరంజీవి చేతుల మీదుగా 2026 క్యాలెండర్ ఆవిష్కరణతో జర్నలిజం రంగంలో కొత్త ఉత్సాహం లభించింది. కోరుట్లలో పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ అద్భుతమైన కార్యక్రమం సందడిగా సాగింది. 'ఐ న్యూస్', '10 టీవీ' మరియు 'టీ–24 న్యూస్' దినపత్రికల 2026 క్యాలెండర్లను సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిజం యొక్క పవిత్రత, సమాజానికి అందించే సేవలు, సత్యసంధత మరియు నిష్పక్షపాత విలేకరణ గురించి ఆకర్షణీయంగా మాట్లాడారు. మీడియా ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం మరోసారి హైలైట్ చేసింది.

### 'ఐ-న్యూస్' క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజల సమస్యలకు చేరువగా

కోరుట్లలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి చేతుల మీదుగా 'ఐ న్యూస్' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ విశేష ఆకర్షణగా నిలిచింది. ప్రజల సమస్యలు, గ్రామీణ వాస్తవాలు, సామాజిక అంశాలను నిర్భయంగా వెలుగులోనికి తెచ్చే వేదికగా ఐ న్యూస్ కొనసాగుతోందని ఆయన కొనియాడారు. జర్నలిజం పవిత్రత, బాధ్యత, నిజాలకు ఐ న్యూస్ ప్రతీకగా నిలుస్తుందని సిఐ అభిప్రాయపడ్డారు. ప్రజల కంఠధ్వనిగా పని చేస్తూ సమాజ మార్పుకు ముందుండే ఈ సంస్థకు కొత్త సంవత్సర క్యాలెండర్ మరింత ఉత్తేజాన్ని నింపిందని అధికారులు ప్రశంసించారు.

### '10-టీవీ' క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆధునిక జర్నలిజానికి ప్రతిబింబం

ఈ వేడుకలో 10 టీవీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కూడా ఘనంగా జరిగింది. ప్రజా సమస్యలపై సత్వర స్పందన, లైవ్ రిపోర్టింగ్, విశ్లేషణాత్మక వార్తా ప్రసారాలతో ప్రత్యేక గుర్తింపు సాధించిన చానల్గా 10 టీవీ కొనసాగుతోందని సీఐ సురేష్ బాబు అన్నారు. ప్రజలతో ధైర్యంగా నిలబడి సత్యాన్ని చెప్పే ధోరణి ఈ చానల్ ప్రత్యేకతగా ఉందని ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా 10 టీవీ జర్నలిస్టుల కృషిని ప్రశంసిస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అధికారులు సందేశం ఇచ్చారు.

### టీ-24 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

### స్థానిక జర్నలిజానికి బలమైన వేదిక

ఇదే కార్యక్రమంలో 'టీ–24 న్యూస్' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ విశేషంగా సాగింది. జిల్లాస్థాయి సమస్యలు, గ్రామీణ జనజీవనం, స్థానిక రాజకీయ, సామాజిక పరిణామాలను ప్రజల ముందుకు తీసుకొచ్చే లోకల్ జర్నలిజం శక్తిగా టీ–24 న్యూస్ నిలుస్తోందని సిఐ–ఎస్ఐలు అభినందించారు. నిజం చెప్పే ధైర్యం, నిష్పాక్షికత, ప్రజలతో అనుబంధం ఈ పత్రిక మరియు చానల్ ప్రత్యేకతగా ఉందని వారు పేర్కొన్నారు. కొత్త క్యాలెండర్ ఆవిష్కరణతో టీ–24 న్యూస్ మరింత ప్రజలకు దగ్గరవుతూ, సామాజిక చైతన్యానికి వేదిక అవుతుందనే నమ్మకాన్ని అధికారులు వ్యక్తం చేశారు.

### మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి..జర్నలిస్టులూ సహకరించాలిలి

ఈ కార్యక్రమంలో యువతకు హృదయాన్ని తాకే సందేశం అందించారు సీఐ సురేష్ బాబు. గంజాయి వంటి మత్తు పదార్థాల ఆకర్షణలో పడి తమ భవిష్యత్తును, కలలను, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని బలమైన హెచ్చరిక జారీ చేశారు. "యువశక్తి దేశ భవిష్యత్తు... గంజాయి వంటి విషప్రయోగాలు మీ స్వప్నాలను దగ్ధం చేస్తాయి. సమాజం, కుటుంబం, స్వంత భవితవ్యం కోసం దూరంగా ఉండండి" అంటూ ఆయన పలికిన మాటలు హృదయానికి తాకాయి. ఈ సందేశం యువతలో స్పృహ జాగృతం చేసేలా జర్నలిస్టులూ తమ వంతు బాధ్యతగా చక్కని కథనాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమం జర్నలిజం వృత్తి గౌరవాన్ని, సామాజిక బాధ్యతను ప్రదర్శించడమే కాకుండా, మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ చేస్తున్న నిబద్ధతను కూడా స్పష్టం చేసింది. కోరుట్ల పోలీస్ అధికారుల ఈ ప్రయత్నం సమాజంలో సానుకూల ప్రభావం చూపుతుందని అందరూ భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దినపత్రికల విలేకరులు వంగ.ప్రభాకర్, సంతోష్, శేఖర్, రాంగోపాల్, రామకృష్ణ, గోపీకృష్ణ,నవీన్,అంజు, మల్లిక్, యూసుఫ్,ఖిజర్,షాయబ్,అబ్బు,అహ్మద్, ముఖేష్,సతీష్,కోటేష్, శ్రీనివాస్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య ప్రాజెక్టు 'సంజీవని' చిత్తూరుకు విస్తరణ



- సీహెచ్‌సీలో డిజి నెర్వ్ సెంటర్ ప్రారంభం
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన
- నారావారిపల్లెలో స్కిల్ బిల్డింగ్ సెంటర్ సహా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**నేటి సాక్షి - తిరుపతి నారావారిపల్లె :** ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిజి నెర్వ్ సెంటర్ సేవలను ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ – డిజిటల్ హెల్త్ రికార్డుల సేవలను ఇప్పుడు చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లెకు వచ్చిన సీఎం చంద్రబాబు, నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

### నారావారిపల్లెలో ప్రారంభించిన అభివృద్ధి పనులు

నారావారిపల్లెలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సంజీవని ప్రాజెక్టులో భాగంగా డిజి నెర్వ్ సెంటర్ సేవలను సీఎం ప్రారంభించారు. అలాగే రూ.4.27 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్ను ప్రారంభించారు. యువత నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రూ.1.4 కోట్లతో నిర్మించిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించారు. రూ.77 లక్షలతో ఎ.రంగంపేట–భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించారు. 30 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను ప్రారంభించారు.

### తిరుపతిలో ప్రారంభోత్సవాలు

తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్స్ను సీఎం ప్రారంభించారు. అలాగే శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో
**రూ.7.5 కోట్లతో నిర్మించిన యూత్ హాస్టల్,**
**రూ.5 కోట్లతో నిర్మించిన మహిళా హాస్టల్లను ప్రారంభోత్సవం చేశారు.**

### నీటి తరలింపు ప్రాజెక్టుకు శంకుస్థాపన

నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్కు, మూలపల్లి చెరువు సహా మరో నాలుగు చెరువులకు నీటిని తరలించే పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.10 లక్షలతో చేపట్టనున్న పశువుల వసతి నిర్మాణానికి, ఎస్వీ యూనివర్సిటీలో
**రూ.6 కోట్లతో కేంద్రీకృత పరిశోధనా ల్యాబ్,**
**రూ.5.03 కోట్లతో అకడెమిక్ బిల్డింగ్ రెండో అంతస్తు,**
**రూ.2.91 కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మాణంకు కూడా శంకుస్థాపనలు చేశారు.**

ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి సహకారంతో మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను వివిధ సంస్థలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి స్వర్ణకార సంఘం, కోరుట్ల పట్టణంలోని 9వ వార్డులో గల పీరీల మసీదు, అలాగే 28వ వార్డులో గల పోచమ్మ దేవాలయ ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు.

### స్వర్ణకార సంఘానికి...

మెట్‌పల్లి స్వర్ణకార సంఘానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు, కోరుట్ల పీరీల మసీదుకు ఒక లక్ష యాభై వేల రూపాయలు, కోరుట్ల 28వ వార్డులోని పోచమ్మ దేవాలయానికి ఒక లక్ష యాభై వేల రూపాయల చొప్పున మొత్తం ఐదు లక్షల యాభై వేల రూపాయల విలువగల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా అందజేశారు. నిధుల మంజూరు పత్రాలు అందుకోవడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

### గెలిచి రొండేండ్లాయె..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు పూర్తయ్యాక కూడా ప్రస్తుత ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా అందలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి అవసరమైన నిధులను సమకూర్చుకుని ప్రజలకు సేవలందిస్తున్నామని వెల్లడించారు. ప్రజా సంక్షేమం కోసం నిధుల సమీకరణకు నిరంతరం కృషి చేస్తామని ఆయన చెప్పారు. నిధుల మంజూరులో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు



కే.ఆర్. సురేష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.